# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## మా పదవులు
# మాకు కావాలి

### రాజ్యాధికారం కోసం అడుగులు వేయాలి

### మహబూబ్‌నగర్ బిసి జెఎసి

### రాజకీయ అవగాహన సదస్సు సభలో తీన్మార్ మల్లన్న



అవగాహన సభలో మాట్లాడుతున్న తీన్మార్ మల్లన్న

**మహబూబ్‌నగర్‌బ్యూరో, మార్చి 9 ప్రభాతవార్త:** మా వాటా మా ఇజ్జత్ మా పదవులు మాకే కావాలని తీన్మార్ మల్లన్న అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం బీసీ ఐక్యవేదిక రాజకియ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా బీసీలతో ఆయన మా వాటా మా ఇజ్జాత్ మా పదవులు మాకు కావాలని రాజ్యాధికారం దక్కె వరకు మేము అంత కలిసే ఉంటామని ప్రమాణం చేయించారు. ఈ బీసీ రాజకీయ సదస్సుకు దాదాపు అన్ని బీసీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న ఎర్రసత్యం అమర్ రహే ఎర్ర సత్యం అమర్ రహే అన్నారు. మన బీసీ పులి బిడ్డ ఎర్రసత్యం అన్నను రాజకీయంగా ఎదుర్కోలేక రెడ్డిలు దొంగ దెబ్బ తీసి చంపారని గుర్తు చేశారు. అధికారం కోసం ఎంపీ డీకే అరుణ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ని పార్టీలు మారారో మీరే చూసారని చెప్తూ బీసీ లు నమ్మిన పార్టీ కొరకు నమ్మిన సిద్ధాంతం కొరకు పార్టీలు మారే రకం కాదన్నారు. వీళ్లకు ప్రజా సంక్షేమం కన్న అధికార దాహం కోసం ఏ పార్టీ అధికారం లో ఉంటే ఆ పార్టీలోకి మారారని మండిపడ్డారు. బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే ఈడబ్ల్యుసి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ వల్ల మన బీసీ బిడ్డలకు రావలసిన ఉద్యోగాలు కోల్పోతున్నామని ఆవేదన చెందారు. 70 సంవత్సరాల పాలనలో రెడ్డిలు దొరలు దోచుకున్నది చాలని మన పదవులు మనం దక్కించుకోవాలంటే మనం అందరం ఒకే తాటి పైకి రావాలని పిలుపునిచ్చారు. మన మధ్యలో చిచ్చు పెట్టేందుకు కుట్రలు పన్నుతారని అవన్నీ కొట్టి పారేయాలని తెలిపారు. రేపు జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు తమ సత్తా చాటాలని, జనరల్ స్థానంలో కూడా బీసీలు పోటీలో నిలిచి భవిష్యత్తు రాజ్యాధికారం సాధించేందుకు మార్గదర్శకంగా నిలవాలన్నారు. బీసీ జేఏసీ సమన్వయకర్త వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ మనందరి పక్షాన ఈరోజు ఎంతో ధైర్యంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలను చైతన్య పరుస్తూ ఏకతాటి పైకి తెచ్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న తీన్మార్ మల్లన్నకు మనందరం సంపూర్ణ మద్దతు ప్రకటించి భవిష్యత్తులో అతనికి వెన్నుదన్నుగా నిలిచేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నో ఏళ్లుగా అధికారంలో ఉండి అగ్రవర్ణ ప్రభుత్వాలు బీసీలను దోపిడీకి గురి చేశారని, వీటన్నిటికీ ఒకటే మూలం బీసీలకు రాజ్యాధికారం కాబట్టి మన పక్షాన పోరాడేందుకు మనకు తీన్మార్ మల్లన్న ఉన్నాడని అతనిని కాపాడుకొని రాజ్యాధికార దిశగా అడుగులు వేద్దామన్నారు. బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బీసీల అడ్డగా మారబోతుందని భవిష్యత్తులో అన్ని స్థానాల్లో బీసీలే రేపు ఎమ్మెల్యేలుగా గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టే సమయం ఆసన్నమైందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు 40 బీసీ కుల సంఘ ప్రతినిధులు ఈ సదస్సు హాజరయ్యారని ఇంకా చాలామంది వివిధ రూపాలుగా తమ మద్దతు ప్రకటించారు అని సూర్యారావు అన్నారు.

మన ఓటు మనకే వేసుకుందామని ఆయన మాట్లాడుతూ అగ్రవర్ణ వాళ్ళు ఎన్ని కుట్రలు చేసినా భవిష్యత్తు బీసీలదే రాజ్యాధికారం అన్నారు. ఈ కార్యక్రమంలో రవి ముదిరాజ్ తీన్మార్ మల్లన్న టీం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు, ఎం. శ్రీనివాస్ సాగర్ బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు, మైత్రి యాదయ్య, బీసీ జేఏసీ నాయకుడు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బండారి లక్ష్మణ్ సేవలు మరువలేనివి

### కేంద్రమంత్రి బండి సంజయ్

### మహబూబ్‌నగర్‌లో లక్ష్మణ్ చిత్రపటం వద్ద నివాళి



లక్ష్మణ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బండి సంజయ్

4

## సహాయక చర్యల్లో
# పురోగతి



- 13.50 కిలోమీటర్ల వరకు రెస్క్యూ బృందాలు
- కేడవర్ డాగ్స్‌తో కలిసి టన్నెల్లోకి వెళ్లిన 157 మంది నిపుణులు
- టిబిఎం శకలాల కింద మానవ ఆనవాళ్లు





కొన సాగుతున్న సహాయక చర్యల్లో సిబ్బంది

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి , మార్చి 9 ప్రభాతవార్త:** ఎస్ఎల్‌బిసి టన్నెల్ 1లో జరిగిన ప్రమాదకర సంఘటన సహాయక చర్యలను రాష్ట్ర ప్రభుత్వం ముమ్మరం చేసింది. రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ నేతృత్వంలో రక్షణ , సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఆదివారంతో ఎస్ఎల్‌బిసి సంఘటన జరిగి 15 రోజులు దాటి 16 వ రోజుకు చేరింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర, కేంద్ర విపత్తు నిర్వహణ సంస్థలు, ఎన్‌జిఆర్ఐ, డాగ్ స్క్వాడ్ అన్ని బృందాలు ప్రమాద సంఘటనలో జాడ తెలియకుండా పోయిన కార్మికులు, ఇంజనీర్ల కోసం అహర్నిశలు అవిశ్రాంత కృషి చేస్తున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిల ఆదేశాల మేరకు రోజు రోజూకు సహాయక చర్యలను ముమ్మరం చేస్తున్నారు. సంఘటనలో జాడ తెలియకుండా పోయిన ఇంజనీర్లు, కార్మికుల ఆచూకీ కోసం ప్రయత్న లోపం లేకుండా చర్యలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, జిల్లా ఎస్పీలు వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఎస్ఎల్‌బిసి టన్నెల్ నిర్మాణ సంస్థ జయప్రకాష్ ప్రతినిధి ప్రవీణ్ సింగ్‌లు ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద పరిస్థితులపై మరోసారి సమీక్షించారు. ఆదివారం మరో విడత ఎస్ ఎల్‌బిసి సంఘటన జరిగిన ప్రదేశానికి కేరళ నుండి వచ్చిన బెల్జియం నెలోనాయిస్ జాతికి చెందిన 2 కుక్కలు మాయ, మర్ఫి లను పంపించారు. కుక్కలతో పాటు ఉదయం విడతన 157 మంది కార్మికులు, సాంకేతిక -మిగతా4లో..



4

## బ్రహ్మోత్సవాలకు ముస్తాబు

### రేపటి నుంచి మామిళ్ళపల్లిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలు

- ఆరు రోజులపాటు జాతర
- ఏర్పాట్లు పూర్తి చేసిని నిర్వాహకులు
- విజయవంతంగా నిర్వహించాలి : ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ



మంచి నీటి శుద్ధి కేంద్రానికి ఎమ్మెల్యే భూమి పూజ, హాజరైన మాజీ కౌన్సిలర్‌లు

## 40ఏండ్ల వరకు తాగునీటికి ఇబ్బందులుండవు..

- ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి
- రూ.5కోట్లతో మంచినీటి శుద్ధి కేంద్రానికి భూమిపూజ

**గద్వాల, మార్చి 9 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని నది అగ్రహారం దగ్గర అమృత్ స్కీం లో భాగంగా 5 ఎమ్మెల్టి నీటి శుద్ధి నూతన మంచినీటి పథకానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదివారం భూమి పూజ చేశారు. గద్వాల నియోజకవర్గం దిన,దినాభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండగా 40 సంవత్సరాల ముందు చూపును దృష్టిలో పెట్టుకుని ప్రజలకు మంచినీటి సౌలభ్యం కోసం ఐదు కోట్లతో మంచినీటి శుద్ధి కేంద్రానికి భూమి పూజ చేశారు. గద్వాల పట్టణానికి మంచినీరు -మిగతా2లో..

## ఇక మన పియులోనే
# ఇంజనీరింగ్, లా కోర్సులు

- 2025- 26 ఆర్థిక సంవత్సరంలోనే ప్రవేశాలు..
- కొనసాగుతున్న నూతన భవనాల నిర్మాణం
- 50ఎకరాల స్థలం కావాల్సి ఉంది
- స్కిల్ ఓరియంటెడ్, జాబ్ ఓరియెంటెడ్ కోర్సులకు ప్రాధాన్యం
- ఏఐ, డాటా సైన్స్ కోర్సులు ప్రారంభిస్తున్నాం
- యువత సద్వినియోగం చేసుకోవాలి
- వార్త ప్రతినిధితో పాలమూరు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్‌లర్ జీఎన్ శ్రీనివాస్






**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 9 ప్రభాతవార్త:** వచ్చే అకాడమిక్ సంవత్సరం నుంచి పాలమూరు విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ లా తరగతులు ప్రారంభించనున్నట్లు పాలమూరు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ జీఎన్ శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థులకు ప్రస్తుత మారుతున్న పరిస్థితులు టెక్నాలజీ సాంకేతికతకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు ఉద్యోగ అవకాశాలు లభించేలా కోర్సులు ప్రారంభిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పాలమూరు విశ్వవిద్యాలయంలో ప్రారంభంకానున్న నూతన కోర్సులు నూతన కళాశాల భవనాలపై 'వార్త' ప్రతినిధితో ఆయన ముచ్చటించారు.



### రాష్ట్రంలోని గొప్ప యూనివర్సిటీల్లో ఉండాలి

పాలమూరు యూనివర్సిటీ గౌరవం పెంచాల్సిన బాధ్యత మన చేతుల్లోనే ఉంది. గొప్ప గొప్ప యూనివర్సిటీలలో పాలమూరు యూనివర్సిటీని సగర్వంగా నిలిపేందుకు నేను బాధ్యతగా భావిస్తా. పాలమూరు యూనివర్సిటీలో లా, ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు పొంది, విజయవంతంగా వారి కోర్సులు ఈ విశ్వవిద్యాలయంలో పూర్తి చేసుకొని జీవితంలో వారు స్థిరపడాలి. పాలమూరు యూనివర్సిటీ లాంటి ఇంత చక్కటి యునివర్సిటీ ఎక్కడా లేదు. యూనివర్సిటీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తాం. రాష్ట్రంలోనే నెంబర్ వన్ యూనివర్సిటీగా తయారు చేయాలి.

**- యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ఎమ్మెల్యే**

### రూ.100కోట్లతో పనులు..

పాలమూరు విశ్వవిద్యాలయంలో ఇటీవల విడుదలైన రూ.100కోట్లతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని విసి తెలిపారు. ఇంజనీరింగ్ లా కోర్సులకు సంబంధించి నూతన భవనాల నిర్మాణం వసతుల కల్పన, హాస్టల్ భవనాల నిర్మాణం గార్డెనింగ్‌కు సంబంధించి పనులు కొనసాగుతున్నాయన్నారు. భవనాల నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయి. నిధులు ఇంకా సమకూర్చాల్సి ఉంది అని వీసీ తెలిపారు. గ్రామీణ విద్యార్థులకు ఉపాధి కల్పించేలా వివిధ కోర్సులను ప్రారంభిస్తున్నారు.

### 2008లో ఏర్పాటు..

పాలమూరు విశ్వవిద్యాలయం మహబూబ్ నగర్ పట్టణంలో 2008లో ఏర్పాటుచేయబడింది. అంతకు ముందు ఇది ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలో భాగంగా పిజి సెంటరుగా ఉండేది. 2008-09 విద్యా సంవత్సరం నుంచి ఈ విశ్వవిద్యాలయంలో తరగతులు ప్రారంభమయ్యాయి. ప్రారంభంలో ఎం.ఎ. (రాజనీతి శాస్త్రం), ఎం.బి.ఏ., ఎం.సీ.ఏ., ఎం.కాం., ఎమ్మెస్సీ కోర్సులు ప్రారంభించారు. 2009లో బీఫార్మసీ, 2010లో ఎంసీడబ్ల్యూ తదితర కోర్సులు కూడా ప్రారంభించడంతో ప్రస్తుతం మొత్తం 14కోర్సులు ప్రారంభించారు.

### గ్రామీణ విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని..

గ్రామీణ విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వారికి ఉద్యోగాలు కల్పించే ఉద్దేశంతోనే వివిధ కోర్సులను ప్రారంభిస్తున్నాం. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, డేటా సైన్స్ లాంటి కొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నాం. పూర్తిస్థాయిలో ఇంజనీరింగ్ లా కళాశాలలకు సంబంధించి అందుబాటులోకి రావాలి అంటే 50 ఎకరాల స్థలం కావాల్సి ఉంది. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. సి ఎస్ సి ఫండ్స్ కోసం కూడా వివిధ కంపెనీలకు ప్రతిపాదనలు పంపించాం. ప్రస్తుతం రూ.100 కోట్లతో నూతన కళాశాలల భవనాలు గర్ల్స్ బాయ్స్ హాస్టల్ భవనాల నిర్మాణం కొనసాగుతున్నది.

**- జి ఎన్ శ్రీనివాస్, పాలమూరు, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్**

### ఇంజనీరింగ్ కళాశాలలో..

2025-26 అకాడమిక్ సంవత్సరానికి సంబంధించి పాలమూరు విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ విద్యతో పాటు లా కోర్సులను కూడా ప్రారంభం కానున్నాయి. ఇంజనీరింగ్ కు సంబంధించి బీటెక్ సిఎస్‌సి, సిఎస్‌సి ఎఎంఎల్, సిఎస్‌సి డేటా సైన్స్ విభాగాల్లో ఒక్కో విభాగంలో 70సీట్ల చొప్పున ప్రవేశాలు కల్పించనున్నారు.



### లా కోర్సులు..

విశ్వవిద్యాలయంలో లా కోర్సులో కూడా ప్రారంభంకానున్నాయి. ఇందులో భాగంగా ఎల్ఎల్‌బి కోర్సులో సెక్షన్-1, సెక్షన్ -2లో 60 సీట్ల చొప్పున ప్రవేశాలు కల్పించనున్నారు. పీజీ విభాగానికి సంబంధించి ఎల్ఎల్ఎం కోర్సులో ఒక సెక్షన్‌లో 20సీట్లతో ప్రవేశాలు కల్పించనున్నారు.



## ఐఎన్‌టియుసి రాష్ట్రకార్యదర్శిగా బోరింగ్ శ్రీనివాసులు

**ఆత్మకూరు, మార్చి 9 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘమైన ఐఎన్‌టియుసీ రాష్ట్ర కార్యదర్శిగా ఆత్మకూరు పట్టణానికి చెందిన బోరింగ్ శ్రీనివాసులను నియమిస్తూ నియామక పత్రాలను అందజేసినట్లుగా రాష్ట్ర కార్యదర్శి బోరింగ్ శ్రీనివాసులు వివరించారు. ఈ మేరకు ఆదివారం రోజు హైదరాబాదులోని ఐఎన్‌టియుసీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఐఎన్‌టియుసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందుకున్నట్టుగా ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రజాపాలన ప్రభుత్వానికి మద్దతు కూడగట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తూ శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. మఖ్తల్ నియోజకవర్గంలోని ఆత్మకూర్ పట్టణానికి చెందిన బోరింగ్ శ్రీనివాసులు ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులు కావడం పట్ల పట్టణానికి చెందిన పలువురు హర్షం ప్రకటించారు.

## నరసింహులు కుటుంబానికి అండగా ఉంటాం

**రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్**

**జడ్చర్ల, మార్చి 9 ప్రభాతవార్త:** జడ్చర్ల మండలం కిష్టారం గ్రామ మాజీ సర్పంచ్ నరసింహులు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడంలో భాగంగా ఆదివారం జడ్చర్ల మండల సర్పంచుల ఆధ్వర్యంలో నర్సింహులు భార్య సుమతికి రూ. 85000 అందజేశారు. సర్పంచుల సంఘం తరఫున గతంలో కూడా జిల్లాలో కొందరు సర్పంచులు మరణించినప్పుడు కూడా సర్పంచుల సంఘం తరఫున ఆర్థిక సహాయం అందజేశామని రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ తెలియజేశారు. భవిష్యత్తులో నరసింహులు కుటుంబానికి అన్ని విధాలుగా అందుబాటులో ఉండి తోడ్పాటు అందిస్తామని సర్పంచులు తెలియజేశారు. గ్రామ సర్పంచ్‌గా కిష్టారం నరసింహులు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి గ్రామంలో మంచి పేరు తెచ్చుకోవడం జరిగిందని సర్పంచులు గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సుందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచులు పెద్దపల్లి మల్లేష్ యాదవ్, చిన్నపల్లి తిరుపతమ్మ, నెక్కొండ శ్యామల ఆంజనేయులు ఇతరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న ప్రనిల్ చందర్, సర్పంచులు

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**రైతులకు తుంపర స్పింక్లర్ల పంపిణీలో నాయకులు**

**నవాబుపేట, మార్చ్ 9 ప్రభాతవార్త :** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మండల నాయకులు రైతులకు ఆదివారం తహసిల్దార్ కార్యాలయం ముందు రైతులకు తుంపర పరికరాల స్ప్రింకర్ల పైపులను పంపిణీ చేసే కార్యక్రమంలో అన్నారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నవాబుపేట మండల పరిధిలోని రైతుల అవసరాల నిమిత్తం తుంపర సేద్య పరికరాలను ప్రభుత్వం సబ్సిడీ రూపంలో వచ్చేలా కృషి చేసినందుకు రైతులు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని రైతులకు 71 యూనిట్ల తుంపర సేద్య స్లింకర్ల పైపు పరికరాలు మంజూరయ్యాయని కాన్సెన్సీ హార్టికల్చర్ ఆఫీసర్ బి. మహేందర్ ఈ సందర్భంగా తెలియజేశారు..పోమాల్ కామారం గురుకుంట నవాబుపేట ఎన్మనగండ్ల కొండాపూర్ రుద్రారం హనుమసానిపల్లె కూచూరు రేకుల చౌడాపూర్ మరికొన్ని గ్రామాల రైతులకు సబ్సిడీ రూపంలో స్పింకర్లు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య, ఏఎంసీ చైర్మన్ హర లింగం,జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వాసు యాదవ్, నీలకంఠం అంజన్ కుమార్, రవీందర్, సత్యం, మైనొద్దిన్, సురేష్, గోపాల్, పలు గ్రామాల రైతులు పరమటి బాలయ్య, పరమటి వెంకటయ్య రవీందర్ పాల్గొన్నారు.

## మామిళ్ళపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు బిఆర్ఎస్‌లోకి

**ఉప్పునుంతల, మార్చి 8 ప్రభాతవార్త :** మండలంలోని మామిళ్ళపల్లి మాజీ ఎంపీటీసీ మాధవరం లక్ష్మి, రాజల్ రావు, సోదరుడు ప్రభాకర్‌రావులు కాంగ్రెస్ పార్టీనీ వీడి బిఆర్ఎస్‌లో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో చేరారు. స్థానిక నాయకుల వైఖరి నచ్చగా బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఆయన ప్రకటించారు. గ్రామస్తుల ప్రమేయం లేకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం పట్ల మనస్థాపానికి గురై తాను కాంగ్రెస్ పార్టీలో ఉండలేనని, స్థానిక నాయకుల ప్రమేయం లేకుండా జరగడం త మకు ఎంతో అన్యాయం జరిగిందని, ఈ పాలన మాకొద్దని బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు మాద వరం రాజల్ రావు ప్రకటిం చారు. భవిష్యత్తులో బిఆర్ఎస్‌కు భవిష్యత్తు అని భావించి తాను బిఆర్ఎస్‌లో చేరినట్లు రాజల్ రావు ప్రకటించారు. రాజల్ రావ్ బిఆర్ఎస్ చేరిన వారిలో అయన సోదరుడు ప్రభాకర్‌రావు తో పాటు మండల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు, మాజీ సర్పంచ్ మర్యాద దామోదర్, లక్ష్మినరసింహ స్వామి, మాజీ చైర్మన్ రామస్వామి గౌడ్, పార్టీ నాయకులు మురళీధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

**కృష్ణ, మార్చి 9 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా, కృష్ణ మండలంలోని గుడేబల్లూరు గ్రామంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి హిందూజ్ఞాన వేదిక మక్తల్ కమిటీ సభ్యుల వారి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు. త్రిమత ఏకైక గురువు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత, యోగి ప్రబోధానంద యోగపీఠం స్థాపించిన శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారు రచించిన 100 ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంధాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుందని, అదే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంత ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక మఖ్తల్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు ఈశ్వరయ్య, కృష్ణయ్య, విష్ణు, వెంకటేష్, దీపిక, రాధిక తదితరులు పాల్గొన్నారు.



భగవద్గీత ప్రచారం చేస్తున్న దృశ్యం

## కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నా అధికారులు

**నారాయణపేట టౌన్, మార్చి 9 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణంలోని పళ్ల బుర్జు నల్ల చెరువు నాలా ఆక్రమణను అడ్డుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు. నల్ల చెరువు కాల్వ సర్వే నెంబర్లను 690,690/ఆ,699,లలో పక్కనుంచి వెళుతుందని తెలిపారు. పక్కనే సర్వే నెంబర్ 700,701లో దినేష్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి నాలాను కబ్జా చేసి మూసి వేశారని బాధితులు ఆశప్ప, డి.నర్సింహులు, కె. రాములు, ఉసేనమ్మ, మంగలి గోపాల్, గుత్తి రమేష్ గత ఏడాది సెప్టెంబర్ 30న ప్రజావాణిలో అలాగే అక్టోబర్ 14,28 తేదీలలో కలెక్టర్‌కు విన్నవించారు. అయితే రెండు సార్లు కలెక్టర్ నోటీసు పంపినా స్పందన లేకపోగా మూడోసారి నేరుగా ఇరిగేషన్ అధికారులకు ఇచ్చి రశీదు తీసుకు రావాలని ఆదేశించినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకుని నాలా కబ్జాను అరికట్టి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**భూత్పూర్,మార్చి 9,ప్రభాతవార్త :** దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)భూత్పూర్ మండల,రూరల్ ప్రాంతాలలో ఆదివారం జరిగిన పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భూత్పూర్ పట్టణంలోని కేవీఎన్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన రెండోవార్డు నర్సింగాపూర్‌కు చెందిన అనుప లక్ష్మయ్య కుమారుడు మణికంఠ వివాహానికి,భూత్పూర్ మండలం పోతులమడుగులో జరిగిన ర్యాకల తిరుపతయ్యగౌడ్ కుమారుడి వివాహానికి ఎమ్మెల్యే జీఎంఆర్ హాజరై నూతన వధూవరుల్ని ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే జీఎంఆర్ వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డితో పాటు నాయకులు హరియా నాయక్,మాసగౌడ్,తిరుపతిరెడ్డి, రాంరెడ్డి, దెంది లక్ష్మికాంత్‌రెడ్డి,తారు నాయక్ తదితరులు ఉన్నారు.



పోతులమడుగులో ర్యాకల తిరుపతయ్యగౌడ్ కుమారుడి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే జీఎంఆర్

# జిల్లాకు నూతన వ్యవసాయ కళాశాలను మంజూరు చేయాలి

**బీజేపీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామచంద్ర రెడ్డి, డీకే స్నిగ్ధ రెడ్డిల డిమాండ్**

**గద్వాల, మార్చి 9 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 8 వ్యవసాయ కళాశాలలు ఉండగా మరో మూడు నూతన వ్యవసాయ కళాశాలలు నిజామాబాద్, సూర్యాపేట, కొడంగల్ ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో దక్షిణాన చిట్టచివరి జిల్లా అయిన జోగులాంబ గద్వాల జిల్లాలో సుమారు 80 ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవనం కొనసాగిస్తూ ఉన్నారని ఇక్కడ కళాశాల అవసరం ఉన్నదని బీజేపీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామచంద్ర రెడ్డి, డీకే స్నిగ్ధ రెడ్డిలు డిమాండ్ చేశారు. జోగులాంబ గద్వాల జిల్లాలో దాదాపు ఏవి కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ,ప్రస్తుత పాలకులు ఏది ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ఈ జిల్లా కృష్ణ, తుంగభద్రనదుల మధ్య నాణ్యమైన సాగు పొలాలు కలిగినటువంటి ప్రాంతమన్నారు. ఈ జిల్లా మీదుగా రెండు జాతీయ రహదారులు ఉండటం వల్ల ఇక్కడ తయారైన నాణ్యమైన విత్తనాలు అనేక రాష్ట్రాలకు వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. దేశంలోని నాణ్యమైన విత్తనాలు పండించే నాణ్యత గల మట్టి, వాతావరణం, సాగునిటీ సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఇక్కడ వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేసినట్లయితే అనేక పంటలకు నాణ్యమైన విత్తనాలు,అనేకమంది రైతులకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. దేశంలోనే సుమారు 50పైగా కాటన్ సీడ్ ఈజోగులాంబ గద్వాల జిల్లాలో నే పండిస్తున్నారన్నారు. ఇక్కడ పండించిన కాటన్ సీడ్ దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల రైతులకు వెళుతుంది. నూతన వ్యవసాయ కళాశాల ఏర్పాటైనట్టయితే ఈ ప్రాంత రైతులకు అనేకమైన పంటలకు నూతన నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అలాగే రైతులకు అధునాతన వ్యవసాయ పరికరాలు తయారు చేయడం, ఉత్తమ వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, సేంద్రియ వ్యవసాయం పట్ల రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, వ్యవసాయ రంగంలో చీడపీడల నివారణ కోసం నేరుగా శాస్త్రవేత్తలను రైతులు కలవడం వంటి అనేక ప్రయోజనాలు ఈ ప్రాంత రైతులకు సమకూరుతాయి. అందువలన జోగులాంబ గద్వాల జిల్లాకు నూతన వ్యవసాయ కళాశాల మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ జోగులాంబ జిల్లా పక్షాన విజ్ఞప్తి చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడు రవి కుమార్ ఎక్బోటే, బిజెపి సినియర్ నాయకుడు బండల వెంకట రాములు, దేవాదాస్, మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, చెను గోనిపల్లి శ్రీను, డబ్బిలేటి నరసింహ, రాజు ,ప్రదీప్ తదితరులు ఉన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న బీజేపీ అధ్యక్ష, కార్యదర్శులు రాయచంద్రరెడ్డి, డీకే స్నిగ్ధరెడ్డిలు

## మహిళలపై అణచివేత ధోరణి అరికట్టాలి

**ఆత్మకూరు, మార్చి 9 ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా వ్యవహరిస్తున్నప్పటికీ అణచివేత ధోరణి ఏ మాత్రం అరికట్టలేకపోతున్నాయని తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న అణిచివేత ద్వారానే అరికట్టాలని ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి సాయిలీల విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం రోజు ఆత్మకూరు పట్టణంలో మహిళా అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో మహిళలపై అత్యాచారాలు నిరవధికంగా కొనసాగుతున్నప్పటికీ కఠినమైన చట్టాలను రూపొందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో అన్ని రంగాల్లో మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలంటే ప్రత్యేక చట్టాలను ఏర్పాటు చేసి అమలు చేసేందుకు ప్రభుత్వాలు చొరవ చూపాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కేవలం మహిళలను ఇప్పటివరకు ఓటు బ్యాంకుగా మాత్రమే పాలకులు గుర్తిస్తున్నారని తక్షణమే మహిళల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు పాలకులే బాధ్యత వహించవలసి ఉంటుందని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ రాజు అధ్యక్షత వహించారు. అనంతరం ఆత్మకూరు మండల ఐద్వా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆత్మకూరు మండల ఐద్వా సంఘం అధ్యక్షురాలుగా జరిగినది కార్యదర్శిగా పార్వతమ్మ, సభ్యులుగా రాఘవేంద్రమ్మ ,అంజమ్మ ,తదితరులతో పాటుగా 14 మంది సభ్యులతో కూడిన కమిటీని ఎన్నుకున్నట్లుగా వారు తెలిపారు.



మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

## మహిళలు ఐక్యమత్యంతో హక్కులు సాధించుకోవాలి

**వివేక్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు అక్కల నరసింహులు గౌడ్**

**అమరచింత, మార్చి 9 ప్రభాతవార్త :** మహిళలు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని వివేక్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు అక్కల నరసింహులు గౌడ్ మహిళలను కోరారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని బీసీ కాలనీ లో పద్మశాలి కమ్యూనిటీ భవనంలో వివేక్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల కు ప్రభుత్వాలు కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అలాగే స్వయం ఉపాధి ద్వారా మహిళలు ముందుకు సాగాలని ఆయన కోరారు. మహిళలు అన్ని రంగాలతో పాటు రాజకీయంగా ఆర్థికంగా పురుషులతో సమానంగా ముందుకు సాగాలని ఆయన కోరారు. అలాగే చేనేత కార్మికులను, బీడీ కార్మికులను, అంగన్వాడీ టీచర్లను, మహిళా సంఘాలలో పనిచేస్తున్న సిబ్బందిని, వీరితో పాటు వివిధ రంగాలలో పనిచేస్తున్న మహిళలను వివేక్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు అక్కల నరసింహులు గౌడ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అక్కల లక్ష్మి, మాజీ కౌన్సిలర్ మంగ లావణ్య, రేణుక, శ్యామల, మాజీ ఎంపిటిసి శంకరమ్మ, అబ్రహం వీరితో పాటు మహిళలు భారీగా పాల్గొన్నారు.



వివేక్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

## మోడల్ విలేజ్ దేపల్లెలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

**నవాబుపేట, మార్చి 9 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మోడల్ విలేజ్ దేపల్లెలో ఆదివారం ఇందిరమ్మ ఇండ్లకు మండలాధికారులు మండల నాయకుల సమక్షంలో ఇందిరమ్మ ఇండ్ల డివై ఈఈ నరసింహ ఎంపీడీవో చేరాంనాయక్ శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం లబ్ధిదారులకు మంజూరు చేసిన పది ఇళ్ల స్థలాలకు ఇందిర్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి దశలో 72,045 ఇళ్లను మంజూరు చేసిన విషయం తెలిసిందే. మోడల్ విలేజ్ దేపల్లికి 107 ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు మంజూరు అయ్యాయి. ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి దశలవారీగా రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేస్తుంది. మొదటి దశలో పునాదులు తీసి బేస్మెంట్ నిర్మిస్తే లబ్ధిదారులకు లక్ష రూపాయలు అందజేస్తుంది. బేస్మెంట్ దశలో రూ.లక్ష, గోడలు కట్టిన తరువాత రూ.1. 25 లక్షలు, స్లాబ్ పూర్తయ్యాక రూ.1.75 లక్షలు, ఇల్లు పూర్తయిన తరువాత రూ.లక్షను ప్రభుత్వం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందని అధికారులు తెలియజేశారు. రాష్ట్రంలోని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని గ్రామ ప్రజాప్రతినిధులు దేపల్లి వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ రాములు, మండల అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు వెంకటేష్ గౌడ్ విశ్వనాథ్ గౌడు, మాజీ సర్పంచ్ రాములు, కోట వెంకటేష్, మండల ఇందిరమ్మ ఇండ్ల డివైఇ చైర్మన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు నీలకంఠంలతోపాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

## 18 సంవత్సరాల తర్వాత ఆత్మీయ కలయిక

**2006-07 విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**పానుగల్, మార్చి 9 ప్రభాతవార్త :** దాదాపు 18 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ఒకే వేదిక పై కలుసుకున్న ఆత్మీయ సంబరం మిన్నంటింది. ఆదివారం మండల కేంద్రంలోని కేఎన్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో 2006-2007 విద్యా సంవత్సరం లో చదువుకున్న విద్యార్థులు ప్రస్తుతం ఉన్న సామాజిక మాధ్యమాల ద్వారా ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా గ్రూప్ క్రియేట్ చేసుకుని తద్వారా ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు వారు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి తమకు విద్య బోధన అందించిన గురువులను పేరుపేరునా ఆహ్వానించి వారిని సన్మానించారు. అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ గడిపిన క్షణాలను గుర్తు చేసుకుంటూ నేడు తమ మధ్య లేని కొందరు గురువులకు స్నేహితులు మౌనం పాటించడం జరిగింది. ఈ ఆత్మీయ సమ్మేళనానికి అనేక ప్రాంతాలలో నివసిస్తున్న ప్రతి ఒక్కరూ హాజరై తమ స్నేహితులతో ఆనందంగా గడిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి పూర్వపు గురువులు కొండారెడ్డి, సుధీర్ రెడ్డి, మధుసూదన్ రావు గౌస్, ఉమాదేవి తదితరులు హాజరైయ్యారు.



పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 40ఏండ్ల వరకు తాగునీటికి ఇబ్బందులుండవు..

**- ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి - రూ.5కోట్లతో మంచినీటి శుద్ధి కేంద్రానికి భూమిపూజ**

(మొదటి పేజీ తరువాయి)

అందించడం ఈ పథకం ముఖ్య ఉద్యేశమని, పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొళాయి ద్వారా నీరు అందించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రస్తుతం గద్వాల పట్టణానికి 2 ఎమ్మెల్టీ ల నీరు అందుబాటులో ఉందిని, కొత్తగా పెరుగుతున్న పట్టణ అవసరాలను దృష్టిలో పెట్టుకొని 5 ఎమ్మెల్టీల మంచినీటిని అందుబాటులో కి తీసుకోనివచ్చి 40 సంవత్సరాల వరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న గద్వాల పట్టణానికి ఎట్టి పరిస్థితిలో నీటి అవసరాలకు ఇబ్బంది లేకుండా నిర్మించి ప్రతి ఇంటికి కొళాయి నీరు అందించడమే అంతిమ లక్ష్యమన్నారు. అభివృద్ధిలో రాజి పడే సమస్యే లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్లు మురళి, దౌలు, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, నరహరి గౌడ్, శ్రీనివాసులు, నాయకులు అగ్రహారం ఆంజనేయులు, సాయి శ్యామ్ రెడ్డి, బంగి సుదర్శన్, ధర్మ నాయుడు, గంట రమేష్, రామాంజనేయులు, నాగేంద్ర యాదవ్, గువ్వల గోపాల్, శ్రీనివాసులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



మంచి నీటి శుద్ధి కేంద్రానికి ఎమ్మెల్యే భూమి పూజ, హాజరైన మాజీ కౌన్సిలర్‌లు

## చావా చిత్రాన్ని తిలకించడంలో నాయకుల ఆసక్తి



చావా చిత్రాన్ని తిలకిస్తున్న నాయకులు

**నారాయణపేట టౌన్, మార్చి 9 ప్రభాతవార్త :** హిందూ సామ్రాజ్య స్థాపన కోసం పోరాడిన చత్రపతి శివాజీ తనయుడు శంబాజీ చరిత్రతో తెరకెక్కిన చావ చిత్రాన్ని శనివారం రాత్రి నారాయణపేట జిల్లా కేంద్రంలోని మనోహర్ థియేటర్లో బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, రతంగ్ పాండు రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్‌తో బాటు కార్యకర్తలు ఉన్నారు. అంతకుముందు డప్పుల మోతతో థియేటర్‌కు చేరుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందూ సమాజం కోసం పోరాడిన ఘట్టాలు తదితర అంశాల గురించి తెలియజేశారు.

## డోలారోహణ, బొడ్రాయి ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



బొడ్రాయి ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**నారాయణపేట టౌన్, మార్చి 9 ప్రభాతవార్త :** నారాయణపేట మండలం షేర్నపల్లి గ్రామములోని చర్ల గుండప్ప మనుమడు డోలారోహణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్.ఆర్.రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అదేవిధంగా దామరగిద్ద మండలం గడిమున్కన్ పల్లి గ్రామంలో బొడ్రాయి, ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన మహోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.మండల సీనియర్ నాయకులు,యువ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వియం అబ్రహం




నూతన వధూ,వరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే

**గద్వాల,మార్చి9 ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా కేంద్రంలో జరిగిన అలంపూర్ మండలం కోనేరు గ్రామానికి చెందిన బొంతల ప్రసాద్ రెడ్డి కుమార్తె చిన్మయి వెడ్స్ సతీష్ రెడ్డిల, యు.బి.ఆర్ పంక్షన్ హల్ కర్నూలు లో అలంపూర్ మండలం భీమవరం గ్రామానికి చెందిన బోయ సుధకర్ నాయుడు, కుమారుడు బోయ చంద్రశేఖర్ నాయుడు వెడ్స్ వాణి ల వివాహ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహం హాజరయ్యారు. నూతన వధూ, వరులకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వియం అబ్రహం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మునుగాల లక్ష్మినారాయణ రెడ్డి, వడ్డేపల్లి మాజీ జెడ్పీటీసీ కాశపోగు రాజు, సుధాకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవంలో ఎమ్మెల్యే

**బిజినేపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:** లట్టుపల్లి పరిధిలోని ఊడుగుల కుంట తండాకు చెందిన మూడవత్ పాండు నాయక్ కూతురు వివాహానికి ఎమ్మెల్యే కుచుకుల్ల రాజేష్ రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. వివాహానికి హాజరు కావడం పట్ల గిరిజన సంఘం నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. వివాహ వేడుకలో గోవింద్ నాయక్, మాన్య నాయక్, హన్మ్య నాయక్, చందులాల్, రామ్ చందర్, శ్రీను, ఫూల్యా, కృష్ణ ప్రసాద్, సురేష్, రాజ్ కుమార్, చందూలాల్, గోపి గోపాల్ నాయక్ ,పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

## బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

**అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ**

**ఉప్పునుంతల, మార్చి 9 ప్రభాతవార్త :** రేప టి నుంచి జరగబోయే బ్రహ్మోత్స వాలను విజయవంతంగా కొనసాగించాలని అచ్చం పేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆల యాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అతిపెద్దఆలయం మామిళ్ళపల్లి శ్రీలక్ష్మి నర సింహస్వామి ఆలయం అని, బ్రహ్మోత్స వాలు విజయవంతంగా కొనసాగించాలని, వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలని చైర్మన్ వేముల నరసింహారావు, పాలకమండలి సభ్యులకు సూచించారు. బ్రహ్మోత్స వాలు అంగరంగ వైభవంగా జరిగేవిధంగా అన్నిరంగాల్లో చర్య లు తీసుకోవాలని ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సూచించారు. ఆలయాన్ని సందర్శించి న వారి లో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణతో పాటు ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసిం హారావు, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, మున్సి పల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మాజీ వైస్ ఎంపీపీ కాల్వ గోవర్ధన్ రెడ్డి, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ, మామిళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న అచ్చంపేట ఎమ్మెల్యే

## శ్రీ శ్రీ శ్రీ ఇంజమ్మ అవ్వ గుడి దేవాలయ ప్రారంభోత్సవం

**ధ్వజస్తంభం, బొడ్రాయి, ప్రతిష్ట మహోత్సవములో పాల్గొన్న ఎమ్మెల్యే**

**గద్వాల, మార్చి 9 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని ఇందు వాసి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఇంజమ్మ అవ్వ గుడి దేవాలయం ప్రారంభోత్స వం, ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ట మహోత్స వ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మె ల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యా రు. శ్రీ శ్రీ శ్రీ ఇంజమ్మ అవ్వ గుడి దేవాల యంలో ధ్వజస్తంభం, బొడ్రాయి, ప్రతిష్ట, ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బడి, గుడి తప్పనిసరిగా ఉండాలన్నారు. దేవాలయాలు ఉండడం వల్ల ప్రజలలో భక్తి శ్రద్ధలతో దేవుని పూజించడం వల్ల శాంతి నెలకొల్పే గ్రామ ప్రజలు అందరూ కలిసి, మెలిసి ఉండాలన్నారు. దేవాలయ అభివృద్ధి కోసం గతం నుండి ఏ విధంగా పాటుపడుతున్నారో, అదేవిధంగా గ్రామ అభివృద్ధికి కూడా ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఐక్యతతో పాటు పడాలన్నారు. ఆ అమ్మవారి అనుగ్రహంతో గ్రామ, అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నాను తెలిపారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొన్నది. రైతులు అభివృద్ధి చెందా లని, పాడి పరిశ్రమ పరంగా అన్ని రంగాలలో గ్రామం అభివృద్ధి చెందాలన్నారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు బసవరాజ్ గౌడు వీరేష్ గౌడు, రమేష్ , వెంకటేష్ గౌడు, తిమ్మప్ప, రాజు, తిమ్మప్ప, మహబూ బ్, మహమ్మద్, నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ధ్వజ స్థంబానికి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

## అపూర్వ కలయికతో ఆత్మీయ సమ్మేళనం




పూర్వపు ఉపాధ్యాయులతో సమావేశమైన దృశ్యం

**కోయిలకొండ, మార్చి 9 ప్రభాతవార్త :** కో యిలకొండ మండలం సూరారం జెడ్‌పిహె చ్ఎస్ ఉన్నత పాఠశాలలో 2008, 200 9 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం అపూర్వ కలయికతో ఆత్మీయ సమ్మేళనం గావించా రు. చిన్ననాటి బాల్య మిత్రులు ఒకే చోట చేరిన వేళ ఆప్యాయతతో పలకరింపులు, ప్రేమాభిమానాలు చూపుతూ ఒకరినొకరు ఆలింగనము చేసుకుంటూ గత స్మృతులను నెమరు వేసుకున్నారు. బాల్యమిత్రులు కొందరు ఉద్యో గాల్లో రాణిస్తూ మరికొందరు వ్యాపార జీవితంలో సాగుతూ మరికొందరు ప్రజా ప్రతినిధులుగా రాజకీయ రంగాలలో ఉన్నారు. ముందుగా పూర్వపు విద్యార్థులు పూర్వపు ఉపాధ్యాయులను శాలు వాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించి పాదాభివందనం చేశారు. పూర్వపు ఉపాధ్యాయు లు నాగరాజు, త్రిపాల్ రెడ్డి, అలివేలమ్మ, చంద్రకళను 2008, 2009 పదవతరగతి పూర్వపు విద్యా ర్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు సత్యనారాయణ, హను మంతు, మోహన్, శ్రావణ్, కృష్ణయ్య, తిరుపతయ్య, శ్వేత, రవళి, మంజుల పాల్గొన్నారు.

## రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించిన మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్



సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్, మార్చి 9 ప్రభాతవార్త:** మక్త ల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి కృషితో మాద్వార్ గ్రామ పంచాయతి పరిధిలోని ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా స్థాని క ఎస్సీ కాలనికి రూ.7 లక్షలతో సీసీ రో డ్డు నిర్మాణం రోడ్డు నిర్మాణ పనులను మక్త ల్ మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ ప్రారం భించారు. కట్టా సురేష్ గుప్తా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్ల సత్యనారా యణ, బొంబాయి శంకరప్ప, బుడబోయి బాలు, వడ్లనరసింహ పాల్గొన్నారు. మార్కె ట్ వైస్ చైర్మన్ గణేష్ మాట్లా డుతూ గత పదేళ్లలో ఎక్కడ కూడా కాలనీల్లో సిసి రోడ్లు లేని పరిస్థితి గత ప్రభుత్వ పాలనలో చూశానని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక 14 నెలల్లోనే ఎమ్మెల్యే శ్రీహరి కృషితో మాద్వార్‌కి ఇప్పటి దాకా 190 మీటర్ల సీసీ రోడ్డులు 13 లక్షల నిధులు మంజూ రు చేయడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వం మాద్వార్ గ్రామానికి భవిష్యత్తులో ఇంకా చేయా ల్సి ంది చాలా ఉందని అన్నారు కార్యక్రమానికి మాజీ ఎంపిటిసి సంతోష రెడ్డి, స్థానిక మాజీ వార్డ్ మెంబర్ జి.రామకృష్ణ, ఆర్ఎంపి బాట రాజు, ప్యాట సౌరప్ప, ఎర్రంకొల్ల లక్ష్మయ్య, చిన్నూరు హనుమంతు, కర్నె బాలరాజ్ పాల్గొన్నారు.

# మదనాపురంలో కనీస సౌకర్యాలు కల్పించండి

**గతంలో రెండవ బొంబాయిగా ప్రసిద్ధి... నేడు కనీస సౌకర్యాలకు నోచుకోని దుస్థితి**

**బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**

**వనపర్తి క్రైమ్, మార్చి 9 ప్రభాతవార్త :** మదనాపూర్ మండల ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాచాల చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమం ఆదివారం మదనాపూర్ మండల కేంద్రంలో ప్రారంభమైంది. అభయ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక ప్రజలతో కలిసి సంత సాగే స్థలాన్ని, రైల్వే స్టేషన్, ఊకచెట్టు వాగు, మార్కెట్ యార్డు తదితర ప్రాంతాలను పరిశీలిస్తూ మార్నింగ్ వాక్ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలనే ఏకైక లక్ష్యంతో మార్నింగ్ వాక్ కార్యక్రమం చేపట్టామన్నారు. పూర్వం రెండవ బొంబాయి గా ప్రసిద్ధి గాంచిన మదనాపూర్ నేడు కనీస సౌకర్యాలకు కూడా నోచుకోకపోవడం బాధాకరమని అవేదన వ్యక్తం చేశారు. మండలంలో జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు వేరే ప్రాంతానికి వెళ్లి చదువుకోవటానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఊకచెట్టు వాగుపై బ్రిడ్జి నిర్మాణం వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, లేనిపక్షంలో వచ్చే వర్షాకాలం ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగే అవకాశం ఉందన్నారు. ఇక్కడి రైల్వే స్టేషన్లో చాలవరకు ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆగడం లేదని, ఈవిషయమై ఎన్నో సార్లు రైల్వే అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఏ ప్రయోజనం లేకుండా పోయిందని, ఈవిషయంపై స్థానిక ఎంపీ దృష్టి సారించి కేంద్ర ప్రభుత్వం, రైల్వే బోర్డు అధికారులతో మాట్లాడి అన్ని రైళ్లు ఆగేలా కృషి చేయాలన్నారు. మండల కేంద్రంలో ప్రత్యేకంగా సంతకు స్థలం కేటాయించకపోవడంతో రోడ్డుమీదనే అమ్మకాలు సాగిస్తున్నారని, దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయని, సంత జరిగే సోమవారం రోజు బస్సు లు లోపలికి వచ్చే అవకాశం లేకవడంతో బయట నుంచే వెళుతున్నాయని, దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంతకు ప్రత్యేక స్థలం కేటాయించాలని కోరారు. మండల కేంద్రంలో బస్టాండు లేకపోవడంతో ప్రజలు ఎండకు, వర్షానికి రోడ్డుమీద నిలబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సి న దుస్థితి ఉందని, ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండు నిర్మించాలని, అప్పటివరకు కనీసం బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో కొత్త మండలాలు ఏర్పాటు చేసిన గత ప్రభుత్వం వాటికి స్వంత భవనాలు నిర్మించకుండా విస్మరించిందని, ప్రజా ప్రభుత్వంలో నైనా వీలైనంత త్వరగా వాటికి స్వంత భవనాలు నిర్మించాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని, మార్కెట్ యార్డు స్థలం చాలా వరకు కబ్జాకు గురైందని, సరిహద్దుకు వెంటనే కంచె ఏర్పాటు చేసి కబ్జా కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఏనుకుంట రిజర్వాయర్ కింద చివరి ఆయకట్టు రైతులకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, కాలువ మరమ్మతులు చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు, కన్వీనర్ నరసింహ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కొన్నూరు గూడూషా, మహిళా విభాగం జిల్లా కన్వీనర్ స్వప్న యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ రజక, నారాయణ పేట జిల్లా అధ్యక్షులు చిట్యాల లక్ష్మణ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ, పెద్దమందడి మండల అధ్యక్షులు రమేష్ సాగర్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు నాగరాజు యాదవ్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తెలుగు నాగరాజు, పెబ్బేరు గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మ్యాదరి రాజు, చెలిమిల్ల రామన్ గౌడ్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్రలో పాల్గొన్న బీసీ పొలిటికల్ నాయకులు

## స్వామి వివేకానందుడి జీవితం

# ప్రతి వ్యక్తికి ఆదర్శం : జిల్లా ఎస్‌పి

**నారాయణపేటటౌన్, మార్చి 9 ప్రభాతవార్త :** స్వామి వివేకానందుడి జీవితం ప్రతి వ్యక్తికి ఆదర్శమని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. శనివారం రాత్రినారాయణపేట జిల్లా కోటకొండ గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహా ఆవిష్కరణ అర్ధ దశాబ్దపు మహోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాఎస్పీ యోగేష్ గౌతమ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో తమ జీవితాన్ని సఫలం చేసుకోవాలన్నారు. మానసిక ఉల్లాసం విజయాలకు పునాదులు అని గుర్తు చేశారు. బలమైన జీవన మే భవితకు మార్గదర్శనం అని సూచించారు. ప్రపంచ దేశాలు గర్వించేలా ఉత్త మ జీవితం గడిపిన స్వామి వివేకానందుడు తరతరాలకు మార్గదర్శనం అని అ న్నారు. ప్రతి విద్యార్థి, యువకుడు తమ జీవితంలో లక్ష్యం ఏర్పాటు చేసుకొని దాన్ని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. పట్టుదల క్రమశిక్షణ ఉంటే సాధించలేనిది ఏదీ లేదని, అందుకు వివేకానందుడి జీవితమే ఉదాహరణ అని చెప్పారు. అంతకుముందు స్వామి వివేకానంద విగ్రహానికి గజ మాలవేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. నవ యువత యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు భారతీయ చరిత్ర చాలా గొప్పదని, దానిని ప్రపంచ దేశాలకు విస్తరించిన వివేకుడు స్వామీజీ అన్నారు. ప్రపంచ మహాసభలలో హిందుత్వం గొప్పతనాన్ని చాటి చెప్పిన మహనీయుడు స్వామీజీ అన్నారు. ఈ దేశంలో పేదరికం, అంటరానితనం అంతరించిపోవాలనినే లక్ష్యంతో వివేకానందుడు కృషి చేశారన్నారు. నేడు కొనసా గుతున్న మతమార్పిడులను అరికట్టేందుకు పని చేశారన్నారు. ప్రపంచ దేశాలకు భగవద్గీత సారాంశం, సందేశం అందించిన మహనీయుడు అన్నారు. ప్రపంచ దేశాలకు హిందుత్వం గొప్పతనం, విశిష్టతను వివరించిన వివేకానందుడు చిరస్మరణీయుడు అని కొనియాడారు. ప్రతియు వకుడు లక్ష్యం ఏర్పాటు చేసుకొని పనిచేయాలన్నారు. అదేవిధంగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగడాకుల బాలస్వామి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పగుడాకుల రవికుమార్, సిద్ధు, కృష్ణయ్య, నవీన్, సాయిలు, రవికుమార్, సురేందర్, వడ్ల కాలప్ప, జగదీష్, చెప్ప నరేష్, కిషోర్, చర్లపల్లి ఆంజనేయులు, మహేష్, రాజు, వెంకటేష్ రాజు పాడు శేఖర్, చైతన్య, కంచే కుమార్, రామకృష్ణ, కాశీనాథ్, కావలి వెంకటేష్ కురుమయ్య, రాము, బొడెం బాలు, తిరుపతి యాదవ్, కృష్ణ, గోవిందు, సత్యం, రాము నాయక్, శ్రీధర్, తీగలి రాజు, విశ్వనాథ్ రెడ్డి, వెంకటేష్, కరుణాకర్, కోస్గి దస్తప్ప, నరేష్, చరణ్ రెడ్డి, ఇంతియాజ్, బీడీల లక్ష్మణ్, చెవుల నరేష్, రమేష్, శ్రీనివాస్, కాశీనాథ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.






స్వామి వివేకానంద విగ్రహావిష్కరణలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

# రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**బయటకు వెళ్లాలంటే జంకుతున్న జనం**

**శీతలపానియాలపై ప్రజల ఆసక్తి**

**జాగ్రత్తలు పాటిం చాలంటున్న వైద్యులు**

**మట్టికుండల నీరే మేలు**

**ధన్వాడ, మార్చి 9 ప్రభాతవార్త :** రోజురోజుకు ఉష్ణోగ్రతలు (ఎండలు) అధికంగా నమోదవుతుండడంతో మండల ప్రజలు ఎండకు బయటికి రావాలంటే జంకుతున్నారు. ఉదయం 11 గం.లు అయితే చాలు ఎండ తీవ్రత పెరుగుతుంది. దీంతో బయటికి రావాలంటేనే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి. చిన్నపాటి జాగ్రత్తలు ఆహారపు అలవాట్లలో మార్పులతో, ఆరోగ్యంతో పాటు వేడిని నుంచి ఉపశమనం పొందవచ్చని వైద్యులు చెప్తున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు ఎండలు ఎక్కువగా ఉన్నాయని బయట తిరగరాదని, తప్పని పరిస్థితి అయితేనే బయటికి వెళ్లాలని సూచిస్తున్నారు. వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. రోజుకు ఐదు లీటర్ల నీటిని తాగాలని సూచిస్తున్నారు ప్రతి సంవత్స రం వేసవిలో శీతాలపనియాల వినియోగం రెట్టింపు స్థాయిలో జరుగుతోంది. శీతల పానీయాలు కంటే పండ్లు పండ్ల రసాలు, మజ్జిగ, కొబ్బరి బొండాలు, చెరుకు రసం, లస్సి, ఫ్రూట్ సలాడ్ పుచ్చకాయలను ఎక్కువగా తీసుకోవడానికి ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు.

కొద్దిసేపటికి గొంతేండుతోంది..

వేసవి కాలంలో కొద్దిసేపటికి గొంతెండుతోంది. కాస్త ఎండలో వెళ్లి ఇంటికి వస్తే చాలు వెంటనే ఫ్రిడ్జ్ లోని చల్ల నీళ్లు తాగాలనిపిస్తోంది. కూల్ వాటర్ ఆరోగ్యానికి మంచిది కాదని వైద్యులు పేర్కొంటున్నారు. రోజుకు కనీసం ఐదు నుంచి 6 లీటర్ల నీరు తాగాలని శరీరానికి ఎంతో మేలని పిల్లలు ఎక్కువగా కూల్ వాటర్, కూల్ డ్రింక్స్, ఐస్ క్రీమ్, చల్లని పదార్థాలు తిని ఆసుపత్రి పాలవుతున్నట్లు సమాచారం. వేసవిలో వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తే ఉపయోగకరంగా ఉంటుందని వైద్యులు పేర్కొంటున్నారు.

మట్టి కుండల నీరే మేలు..

ఎండాకాలంలో మట్టి కుండల నీటిని తాగటం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిదని పలువురు నిపుణులు పేర్కొంటున్నారు. గతంలో వేసవికాలం వస్తే చాలు ఇండ్లలో నీటికోసం మట్టి కుండలు కొనుగోలు చేసి తీసుకుని వచ్చేవారు. ప్రస్తుతం అందుకు భిన్నంగా కొంతమంది ఇంటి అవసరాల కోసం ఫ్రీడ్జీలను కొనుగోలు చేసి ఫ్రిడ్జ్ నీటిని తాగే పరిస్థితి కనిపిస్తుంది. ఫ్రిడ్జ్ కొనుగోలు చేసే స్తోమత లేని వారు మట్టి కుండను కొనుగోలు చేసి మట్టి కుండల నీళ్లు తాగే పరిస్థితి. మట్టి కుండలో నీరు చల్లగా ఉండడంతో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పూర్వీకులు సూచిస్తున్నారు.



కూల్ డ్రింక్, లస్సీ షాపులలో వృద్ధులు, మహిళలు

## మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలి




సిఐటియు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**మక్తల్, మార్చి9 ప్రభాతవార్త:** దేశంలో రోజురోజుకు మహిళలపై అఘాయిత్యాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిందితులపై కఠిన చర్యలు తీసుకొని బాధి తులకు రక్షణ కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట రామిరెడ్డి అన్నారు. ఆదివారం మక్తల్ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో మహిళ దినోత్స వ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్ల సమస్యలపై చర్చించి వారిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో గో విందరాజు, అమీనా బేగం, సుజాత, పార్వతమ్మ, వెంకటలక్ష్మి, వెంకటమ్మ, గోవిందమ్మ, యశోద, ఇందిరమ్మ, జ్యోతి గౌడ్, ఎస్.మంజుల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం



రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

**బిజినేపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని అంబ ేద్కర్ కాలనీలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి ఆదివా రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మిద్దె రాములు ఆర్థిక సహాయం అందించారు. ఆలయ నిర్మాణంలో భాగంగా ప్రధాన ముఖద్వారం దర్వాజా నిర్మాణానికి రూ. 30 వేల విరాళం అందించి ప్రత్యేక పూజలతో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దూళ్ల కోటయ్య ,ముల్గర రాములు, బోడ రాములు, బర్రె దుల్ల రాములు, నాగరాజు, అశోక్, మిద్దె సూరి తదితరులు పాల్గొన్నారు.

## 27వ వారం కొనసాగిన ఉచిత భోజనం



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**నవాబుపేట, మార్చి 9 ప్రభాతవార్త :** ఆదివారం మండల కేంద్రానికి పలు గ్రామాల నుండి, తండాల నుండి వచ్చే ప్రజల కొరకు జెకే ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత భోజనం విజయవంతంగా జరిగింది. కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ నవాబుపేట వ్యాపార సంఘం అధ్యక్షులు సుధాకర్‌చారి నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రచార కార్యదర్శి నవాబుపేట డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ పుట్టి ఆంజనేయులు కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సియంఆర్ఎఫ్ చెక్ అందజేత

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా.జిల్లెల చిన్నారెడ్డి**



సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న డా.జి.చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మార్చి 9 ప్రభాతవార్త :** గోపాల్‌పేట మండ లం జయన్న తిరుమలాపురం గ్రామానికి చెందిన నరసింహు లుకు సీఎంఆర్ఎఫ్ చెక్కును రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షు లు డా. జిల్లెల చిన్నారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో గోపాల్ పేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లెల ప్రవీణ్‌రెడ్డి, దయాక ర్‌రెడ్డి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# బండారి లక్ష్మణ్ సేవలు మరువలేనివి

## కేంద్రమంత్రి బండి సంజయ్

### మహబూబ్‌నగర్‌లో లక్ష్మణ్ చిత్రపటం వద్ద నివాళి

**మహబూబ్‌నగర్, మార్చి 9 ప్రభాతవార్త :** రజాకార్ల ఆకృత్యాలతో, రజాకార్ల నియంత పోకడలతో ప్రజలు పడుతున్న అవస్థలను గుర్తించిన భండారి లక్ష్మణ్ రజాకార్లను తరిమికొట్టేందుకు నాడు తాను చేసిన కృషి మరువలేనిదని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర మంత్రి బండి సంజయ్ గుర్తు చేశారు. బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ తండ్రి లక్ష్మణ్ అకాల మరణం అనంతరం వారిని పాలమూరు జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా, తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం జరిగిన తొలిదశ ఉద్యమానికి ఈ ప్రాంతంలో నాయకత్వం వహించి తెలంగాణ వాదులను చైతన్యపరిచి అందరు ఒక తాటిపైకి వచ్చేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. నిరంతరంగా తాను అనేక కార్యక్రమాలను చేస్తుండడంతో ఆ ప్రాంతంలో రోజురోజుకు " భండారి లక్ష్మణ్" ని అనుసరించే వారి సంఖ్య పెరుగుతూ పోయేదన్నారు. ఈ విధంగా విశిష్ట సేవలను అందించిన "భండారి లక్ష్మణ్" ప్రత్యేక చరిత్రను లిఖించుకున్నారని తెలిపారు. అనంతరం బీసీ ఐక్య వేదిక వ్యవస్థాపకుడు తీన్మార్ మల్లన్న, మహబూబ్‌నగర్ కాంగ్రెస్ యువ నేత మిథున్ రెడ్డి తదితరులు నివాళులర్పించారు.



లక్ష్మణ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బండి సంజయ్

# లయన్స్ రెండవ వైస్ గవర్నర్‌గా డా.శశికాంత్

## సత్కరించిన పాలమూరు లయన్స్ క్లబ్ సభ్యులు

**మహబూబ్‌గర్ మార్చి9,ప్రభాతవార్త:**లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320ఎ రెండవ వైస్ గవర్నర్‌గా డా. కె.శశికాంత్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. సికింద్రాబాద్‌లోని క్లాసిక్ గార్డెన్స్‌లో శనివారం జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320ఎ వార్షిక సమావేశంలో గవర్నర్‌గా డా. మహేంద ర్‌రెడ్డి, ప్రథమ వైస్ గవర్నర్‌గా సురేష్ జగ్నాని, రెండవ వైస్ గవర్నర్‌గా మహబూబ్‌నగర్‌కు చెందిన డా. కె.శశి కాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాలమూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డా.శశికాంత్, డా.సబిత దంపతులను శాలువాలు,పుష్ప గుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా.శశికాంత్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఏకగ్రీవ ఎన్నికకు సహరించిన ప్రతి లయన్స్ క్లబ్ సభ్యునికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ నటరాజ్, లయన్ జి.రమణయ్య, లయన్ తిరుపతి రెడ్డి, లయన్ శ్రీహరి, లయన్ అశ్విని చంద్రశేఖర్, లయన్ బాబుల్ రెడ్డి, లయన్ గాజుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



శశికాంత్‌ను సన్మానిస్తున్న లయన్ నటరాజ్

# టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు

**నారాయణపేట టౌన్, మార్చి 9 ప్రభాతవార్త :** పేట జిల్లాలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అకాడమిక్ సిలబస్ పై 100 మార్కుల పరీక్ష ఆచి వర్స్ టాలెంట్ టెస్ట్ 2025 వారం రోజుల క్రిందట నిర్వహించారు. టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆదివారం బహుమతులు అందజేశారు. మొదటి ర్యాంకు విద్యార్థి కార్తికేయ కాకతీయ హైస్కూల్, రెండవ ర్యాంకు విద్యార్థిని అఫీఫా ఫిరోజ్ లిటిల్ స్టార్ హై స్కూల్, మూడవ ర్యాంకు చరణ్ కుమార్ కృష్ణవేణి హై స్కూల్‌లు కైవసం చేసుకున్నాయి. మొదటి ర్యాంకు విద్యార్థికి రూ.3500, రెండవ ర్యాంకు విద్యార్థికి రూ.2500, మూడవ ర్యాంకు విద్యార్థికి రూ.1500 నగదును బహుమతిగా అందజేశారు. అనంతరం పలువులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉమా శంకర్, శ్రీనివాస్, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ జెడ్పీటీసి

**అడ్డాకుల, మార్చి 9 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన అడ్డాకుల మండల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బిఆర్ఎస్ అడ్డాకుల టౌన్ యూత్ ప్రెసిడెంట్ యం.మహేష్ యాదవ్ సోదరుడు వివాహ కార్యక్రమంలో పవన్ కుమార్‌యాదవ్, హరితల వివాహ మహోత్సవ వేడుక శుభకార్యానికి అడ్డాకుల మండల మాజీ జెడ్పీటీసి నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి దంపతులు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి నూతన జంటకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుక కార్యక్రమంలో మూసాపేట మాజీ జెడ్పీటీసి ఇంద్రయ్య సాగర్, మండల సింగిల్‌విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, రాజుగౌడ్, అడ్డాకుల మండల బారాస పార్టీ అధ్యక్షులు టి.శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మినరసింహ, సీనియర్ నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ ఖాజా గోరి, జడ్పీ మాజీ కో ఆప్షన్ పొన్నకల్ మహిమూద్, మాజీ ప్రజా ప్రతినిధులు చంద్రయ్య సాగర్, శ్రీకాంత్, ఆంజనేయులు సాగర్, నాయకులు శ్రీనివాసులు, యుగంధర్ రెడ్డి, గట్టు తిమ్మన్న, రఫీ, కావలి నాగరాజు, జాజాల రాజేశ్వర్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, భీమ్ రెడ్డి,చక్రధర్ రెడ్డి, ఎలుసరి బాలరాజు, విష్ణువర్ధన్ రెడ్డి, జహంగీర్ గోరి, రమేష్, ఆయా గ్రామాల నాయకులు, యువ నాయకులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ముస్లింకు ఇఫ్తార్ విందు

**లింగాల, మార్చి 9 ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా లింగాల మండల పరిధిలోని అంబట్‌పల్లి గ్రామంలోని మజీద్‌లో ఆదివారం ముస్లీం సోదరులకు బిఆర్ఆస్ పార్టీ శ్రేణులు చింతకింది భూపాల్ రాజ్, కాశ్లసాయి, తిప్పరాజు మల్లేష్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరు సోదరభావంతో మెలగాలన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లీం సోదరులకు తమ వంతుగా ఇఫ్తార్ విందు ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో మజీద్ ఇమామ్‌లు ఆఫ్తాబ్, ఆదిల్, మైనార్టీ సోదరులు ఆజం,ఎండి మన్సూర్, సుల్తాన్, మహమూద్, జమీల్, తదితరులు ఉన్నారు.



అంబట్ పల్లిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు

# నీటి గుంతలో పడి గొర్ల కాపరి మృతి



**చిన్నచింతకుంట, మార్చి 9 ప్రభాతవార్త :** నీటి గుంతలో పడి ఓ గొర్ల కాపరి మృతి చెందిన సంఘటన చిన్నచింతకుంట మండలం ఏదులాపూరం గ్రామ శివారులోని చెక్‌డ్యాం సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కౌకుంట్ల మండలం అప్పంపల్లి గ్రామానికి చెందిన గొర్ల కాపరి మహేష్ (25) ఆదివారం తనకున్న గొర్రెలకు స్నానం చేయించేందుకు తోటి గొర్ల కాపరి సాయిలుతో కలిసి అప్పంపల్లి, ఏదులాపూరం గ్రామ మధ్యలో ఊకచెట్టు వాగుపై నిర్మించిన చెక్ డ్యాం సమీపంలోని నీటి గుంత వద్దకు వెళ్లారు. గొర్లకు స్నానం చేయిస్తుండగా మహేష్ కాలుజారి నీటి గుంత లోపలికి పడిపోయాడు. మహేష్‌కు ఈత రాక పోవడంతో నీటిలో పడి మహేష్ కొట్టు మిట్టాడుతుండడంతో సాయిలు మహేష్‌ను కాపాడే ప్రయత్నం చేసిన ఫలితం దక్కలేదు. దీంతో సాయిలు కేకలు వేసి చుట్టు పక్కల ఉన్న గొర్ల కాపర్లను పిలిచాడు. వారు వచ్చేసరికి మహేష్ నీటీలో పూర్తిగా మునిగిపోయాడు. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. కుటుంబ సభ్యులు, పలువురు గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకోగా అప్పటికే నీట మునిగి మహేష్ మృతి చెందారు. ఈ మృతికి చెందిన సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ రామ్‌లాల్ నాయక్ తెలిపారు. మృతుడు మహేష్‌కు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.


# సహాయక చర్యల్లో పురోగతి

మొదటి పేజీ తరువాయి భాగం..

నిపుణులు రెస్క్యూ ఆపరేషన్‌కు వెళ్లాయి. అయితే ఆదివారం రక్షణ, సహాయక, గాలింపు చర్యలలో పురోగతి ఉండవచ్చన్న ఆశాభావాన్ని అధికార వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. కాగా ప్రమాద స్థలం వద్ద నీరు,బురదను దాటుకుని ముందుకు వెళ్లేందుకు దుంగలను సైతం ఏర్పాటు చేశారు.

**ఎట్టకేలకు కార్మికుల జాడ కనిపెట్టిన క్యాడవర్ డాగ్స్...**

ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాద ఘటనలో కార్మికుల జాడ గుర్తింపు తుది దశకు చేరుకుంది. ఈ ఎస్ఎల్‌బిసి ప్రమాదంలో 8 మంది కార్మికులు చిక్కుకున్నారు. ఈ నేపథ్యంలో 15 రోజులు నుంచి వారిని రక్షించేందుకు సహాయక చర్యలు చేపడుతూనే ఉన్నారు.అయితే ఇప్పటివరకు వారు ఇంకా బతికే ఉంటారా? అనే అనుమానాలు కూడా ఉన్నాయి. అయితే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ర్యాట్ హోల్ మైనర్స్ విశ్వప్రయత్నాలు చేసినా కార్మికుల ఆనవాళ్లు మాత్రం గుర్తించలేకపోయారు. ఎట్టకేలకు కేరళకు చెందిన క్యాడవర్ డాగ్స్ ఆ కార్మికుల ఆనవాళ్లు గుర్తించాయి. ప్రమాద స్థలం నుంచి 100 మీటర్ల దూరంలో మనుషుల ఆనవాళ్లు గుర్తించాయి. కేరళ నుంచి ప్రత్యేక విమానంలో ఈ డాగ్స్ కార్మికుల జాడను గుర్తించేందుకు తీసుకువచ్చారు. అయితే, కేరళ వరదల సమయంలో కూడా క్యాడవర్ డాగ్స్ ఎంతగానో ఉపయోగపడ్డాయి. అందుకే కార్మికుల జాడ కోసం ప్రభుత్వం తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టింది. అయితే మరికొన్ని గంటల్లో గల్లంతైన వారు ఆచూకీ లభించే అవకాశం ఉంది అక్కడ సిబ్బంది మట్టిని తొలగిస్తున్నారు. 16 రోజులుగా వివిధ పద్ధతుల్లో కార్మికుల జాడ కోసం ఆపరేషన్ కొనసాగుతూనే ఉంది ఇప్పటికే ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ఎస్ఎల్‌బిసి టన్నెల్ పనుల్లో భాగంగా కార్మికులు ప్రాజెక్టు పనులు



చేపడుతున్నారు. ఆ సమయంలోనే టన్నెల్ పైకప్పు భాగం కూలిపోవడంతో కార్మికులు అందులో చిక్కుకున్నారు. ఇందులో 8 మంది కార్మికులు ఉండగా అందులో ఎక్కువ శాతం మంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారే ఉన్నారు. అప్పటినుంచి ప్రభుత్వం దగ్గర ఉండి సహాయక చర్యలు చేపట్టింది. వారిని రక్షించేందుకు శాయశక్తుల ప్రయత్నిస్తూనే ఉంది. ఘటన జరిగిన వెంటనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అక్కడికి చేరుకొని దగ్గరుండి పనులు పర్యవేక్షించారు. అంతేకాదు ప్రత్యేక నిపుణులు కూడా అక్కడే ఉండి దగ్గరుండి పనులను సమీక్షిస్తున్నారు. ఎన్ని విధాలుగా ప్రయత్నించిన కార్మికుల జాడ తెలియని రాలేదు. రోబోటిక్ టెక్నాలజీ ప్రయోగించాలని కూడా చూశారు. కానీ ఈ సందర్భంగా టన్నెల్ మరింత కుప్పకూలే ప్రమాదం ఉందని కూడా ఊహించారు. ర్యాడర్ టెక్నాలజీతో 8 భాగాల్లో మనుషుల ఆనవాళ్లను కూడా





గుర్తించారు. కానీ, మట్టి దిబ్బలు నీటి ఊట వల్ల సహాయక చర్యల్లో జాప్యం జరిగింది. అంతేకాదు టన్నెల్లోకి వెళ్లి రావడానికి దాదాపు 6 గంటల సమయం పడుతుంది. ఒకవైపు నీటిని తోడుతూ, మట్టిని తొలగిస్తూ సహాయక చర్యలు చేపడుతూనే ఉన్నారు.ఈ ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రాజెక్టులో భాగంగా నల్గొండ ఇతర పక్కన చుట్టుముట్టు జిల్లాలకు తాగు, సాగు నీటిని అందించేందుకు చర్యలు చేపట్టారు. ఆ సమయంలోనే ప్రమాదం జరిగింది వెంటనే ప్రధాని మోడీ కూడా పరిస్థితిని ఆరా తీశారు. సహాయక చర్యలు చేపట్టడానికి సాయం అందిస్తామన్నారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబు

- రేపటి నుంచి మామిళ్ళపల్లిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలు
- ఆరు రోజులపాటు జాతర
- ఏర్పాట్లు పూర్తి చేసిని నిర్వాహకులు
- విజయవంతంగా నిర్వహించాలి ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ



మామిళ్ళపల్లి ఆలయ ముఖద్వారం

**ఉప్పునుంతల, మార్చి 9 ప్రభాతవార్త :** మండలంలోని మామిళ్ళ పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలు రేపు మంగళవారం 11 నుంచి 16 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, దేవస్థానం ముఖ్య కార్య నిర్వాణాధికారి నరసింహులు తెలిపారు.

- 11 న మంగళవారం స్వామివారికి అభిషేకం, స్వస్తి పుణ్యా వచనం, విశ్వక్సేన ఆరాదానం, పుణ్యాహవచనము, ఋత్విగరవణము, మృత్యం గ్రహణం, అధ్యయనోత్సవ కార్యక్రమం, అంకురార్పణం.
- 12న బుధవారం ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు హోమములు, పూర్ణాహుతి, దేవతా హ్వానము, ఉదయం 10 గంటల 30 నిమిషాల నుంచి ఉదయం 11 గంటల 30 నిమిషాల వరకు ధ్వజారోహణం, తీర్థ ప్రసాద వితరణము, రాత్రి భేరి పూజ, హంస వాన సేవ, తీర్థ ప్రసాద వితరణ.
- 13 న గురువారం: ఉదయం 6 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు నిత్య హోమములు,బలి హరణం, వికాస తరంగిణి వారిచే విష్ణు పారాయణం, గరుడ వాహన సేవ, తీర్థ ప్రసాద వితరణ, మోహిని సేవ, ఉదయం 9 గంటల 05 నిమిషాలకు ఎదుర్కోళ్లు, ఉదయం 10 గంటల 16 నిమిషాలకు కళ్యాణోత్సవం. స్వామివారి కల్యాణోత్సవాని కి అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డా. చిక్కుడు అనురాధ, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా. మల్లు రవి, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి, సతీమణి సరితలు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు వారి పేర్కొన్నారు. కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చే వారికి శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ భీరం మాధవరెడ్డి, మామిళ్ళపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావులు సంయుక్తంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ఉమామహేశ్వర భజన మండలి వారిచే భజన కార్యక్రమం, సాయంత్రం 7 గంటల నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి కోలాటం పోటీలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.
- 14 ను శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిత్య హోమములు, బలిహరణం, తీర్థ ప్రసాద వితరణం లు , రాత్రి గజ వాహన సేవ, రాత్రి 11 గంటలకు రథోత్సవం (తేరు), రాత్రి 7 గంటలకు చిరంజీవులు రోషిణి, కృతిక, ఋషి, మధుర మీనాక్షి లచే భారత నాట్యం, రాత్రి 8 గంటలకు ఆది చింతల ముని రంగస్వామి నాటకం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి మామిళ్ళపల్లి వారి చే భజన మండలి కార్యక్రమం ఉంటుందని వారు వివరించారు.
- 15న శనివారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు నిత్య హోమములు, బలి హరణం, తీర్థ ప్రసాద వితరణము లు, రాత్రి 7 గంటలకు అశ్వవాహన సేవ, దోపోత్సవం, మధ్యాహ్నం 3 గం.లకు ట్రాక్టర్ రివర్స్ పోటీలు,
- 16 న ఆదివారం ఉదయం 10 గంటలకు హోమం, బలి హరణం, శేష వాహన సేవ, చక్ర తీర్థం (నాగవల్లి), మధ్యాహ్నం 3 గంటలకు అంతరాష్ట్ర వృషభ రాజులచే బండ లాగుడు పోటీలు.

**అన్నదానం..**

బండలాగుడు పోటీలు తిలకించేందుకు వచ్చిన వారికి మధ్యాహ్నం అన్నదానం ఎంయంఆర్ ఆగ్రో ఇండస్ట్రీస్ ఉప్పరపల్లి వాస్తవ్యులు మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ అనంత ఇంద్రసేనారెడ్డి వారి ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, ఈవో నరసింహులు పేర్కొన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా 13న జరిగే కోలాటాల పోటీలకు మొదటి బహుమతి రూ. 20 వేల సదగోడు మాజీ సర్పంచ్ వంద్యాల మమత, మల్లారెడ్డిచే ప్రథమ బహుమతి అందజేయగా, ద్వితీయ బహుమతి పెద్దాపూర్ గ్రామానికి చెందిన వేముల సురేందర్ రావుచే 15 వేలు అందజేత, తృతీయ బహుమతి పెద్దాపురం గ్రామానికి చెందిన జిల్లెల్ల నరేష్ చేతుల మీదుగా 10 వేలు, కోలాటం పోటీలలో పాల్గొన్న ప్రతి జట్టుకు కన్సోలేషన్ ప్రైజ్ లను అచ్చంపేట కాంట్రాక్టర్ బీరం ప్రతాపరెడ్డి అందజేసినట్లు వారి పేర్కొన్నారు. 14న ఆది చింతల మునిరంగస్వామి నాటకం, 15న ట్రాక్టర్ రివర్స్ పోటీలలో గెలుపొందిన వారికి శ్రీ లక్ష్మినరసింహస్వామి మామిళ్ళపల్లి వారిచే బహుమతులను అందజేత. 16 ను ఆదివారం అంతర్రాష్ట్ర వృషభ రాజుల చే బండలాగుడు పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా దాత రికవరీ ఆసుపత్రి హైదరాబాద్ ఎండి గోపిరెడ్డి అనురాధ, గోపిరెడ్డి రఘుపతి రెడ్డి చేతుల మీదుగా అందజేయనున్నట్లు వారు తెలిపారు. ద్వితీయ బహుమతి మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి చేతుల మీదుగా 40 వేలు అందజేత, తృతీయ బహుమతి దాసర్లపల్లి గ్రామానికి చెందిన గంగుల నరసింహారెడ్డి చేతుల మీదుగా 30 వేలు అందజేత, నాలుగో బహుమతి పెద్దాపురం గ్రామానికి చెందిన కొత్త మధుసూదన్ రావు చే 20 వేలు అందజేత, ఐదో బహుమతి మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన మొకురాల మోహన్ గౌడ్ 10 వేలు అందజేయనున్నట్లు వారు తెలిపారు.



లక్ష్మి నరసింహ స్వామి గర్భగుడి (ఇన్‌సెట్లో) శ్రీ లక్ష్మినరసింహస్వామి

# భక్తిశ్రద్ధలతో గంపోత్సవ వేడుక

**బిజినేపల్లి, మార్చి 9 ప్రభాతవార్త:** శ్రీ చౌడేశ్వరి ఉత్సవాలలో భాగంగా ఆదివారం మంగనూరు గ్రామంలో యాదవ కులస్తులు అమ్మవారికి గంపల్లో నైవేద్యం సమర్పించారు. గంపోత్సవంలో భాగంగా అప్పలి ఆంజనేయులు చౌడేశ్వరి అమ్మవారికి పుస్తెలు మెట్టెలు, పతకము మావిళ్ళ పెద్ద ఈదన్న



మంగనూరు బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న భక్తులు



అమ్మవారికి ఆభరణాలు సమర్పిస్తున్న భక్తులు

అమ్మవారికి కిరీటం ముకార విందం, కొంగరి ఆంజనేయులు మూడు వరసల వెండి ఆభరణాలు అమ్మవారికి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సమర్పించారు. యాదవ కులస్తులు గంపోత్సవంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని అమ్మవారికి భక్తి శ్రద్ధల మధ్య నైవేద్యం సమర్పించారు. ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి యాదవ కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో గ్రామంలో జాతరను తలపించింది.

# శ్రీ శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్

**శ్రీరంగాపూర్,మార్చి 9 ప్రభాతవార్త:**శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో గల శ్రీశ్రీ రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా క్రికెట్ టోర్నమెంటు సందర్భంగా ఆదివారం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. క్రికెట్ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన వారికి బహుమతులను వనపర్తి జిల్లా జనరల్ సెక్రెటరీ సుగర్ శివ,పెబ్బేర్ మండల్ జనరల్ సెక్రెటరీ శివకుమార్ అందజేయడం జరిగింది.వారితోపాటు శ్రీరంగాపూర్ మండలయూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్‌యాదవ్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్‌పార్టీ సోషల్ మీడియాకోఆర్డినేటర్ సోప్పరి రమేష్ పాల్గొనడం జరిగింది.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

# వివాహ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

**భూత్పూర్,మార్చి 9,ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణం రెండోవార్డు నర్సింగాపూర్‌కు చెందిన అనుప లక్ష్మయ్య కుమారుడు మణికంఠ వివాహం ఆదివారం స్థానిక కేవీఎన్ ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన నాయకులు మొహ్మద్ సాధిక్,సత్తూర్ సత్తయ్యగౌడ్, మేకల సత్యనారాయణ, గొడుగు వెంకటరాజు,పులగుర్ల మల్లేష్,జైదు శ్రీనివాసులు,గోనెల నాగరాజు,పట్నం శ్రీశైలం,మేకల గౌరయ్య,గడ్డం రాములు,వడ్ల బ్రహ్మయ్య,కడప వెంకటనారాయణ,ఆకుల వెంకటయ్య,ఆకుల రాములు,లిక్కి రాజేష్‌గౌడ్,గోపాల్ నాయక్ తదితరులు హాజరై నూతన వధూవరుల్ని ఆశీర్వదించారు.



లక్ష్మయ్య కుమారుడి వివాహానికి హాజరైన వివిధ పార్టీల నాయకులు

# వాహనాలకు నెంబర్ ప్లేట్లు తప్పనిసరి

**మక్తల్, మార్చి 9 ప్రభాతవార్త :** వాహనదారులు తమ వాహనా లకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లను ఏర్పాటు చేసుకోవాలని, అలాగే అవసరమైన ధృవపత్రాలన్నీ సక్రమంగా ఉంచుకోవాలని హెడ్ కానిస్టేబుల్ బలరాం అన్నారు. ఆదివారం మక్తల్ పట్టణం లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్లు, సరైన ధ్రువపత్రాలు లేని 15 ద్విచక్ర వాహనాలను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. ద్విచక్ర వాహనాలకు, కార్లకు, ఆటోలు, భారీ వాహనాలకు సంబంధించి నెంబర్ ప్లేట్లు, ఆర్‌సి, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాలను వాహనదారుడు తప్పనిసరిగా వాహనం వెంబడి ఉంచుకునేలా చూడాలన్నారు.



నంబర్‌ప్లేట్లు, సరైన ధృవపత్రాలు లేని వాహనాలను పట్టుకున్న పోలీసులు